Subject Code : **05**

**March, 2014**

# TELUGU

*Time* : 3 *Hours* 15 *Minutes* ] [ *Total No. of Questions* : 58 ] [ *Max. Marks* : 100

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : $5 \times 1 = 5$

1. తిక్కన ఏ కాలంవాడు ?

2. శ్రీనాథుని బిరుదులేవి ?

3. శివధనుస్సును విరిచిందెవరు ?

4. 'శీర్ణమేఘుల' కవి ఎవరు ?

5. బాతాఖానీ నేతలెవరు ?

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : $5 \times 1 = 5$

6. పావురాలను రక్షించిందెవరు ?

7. రుక్మిణీనాథశాస్త్రి తెచ్చిన ఫాషను ఏది ?

8. తెలుగులో తొలి ప్రధాన రచన ఏది ?

9. వేమనది ఎట్టి చదువు ?

10. 'ఎయిడ్స్ నిరోధక దినాన్ని' ఎప్పుడు పాటిస్తారు ?

III. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించునది : $1 \times 4 = 4$

11. ద్రోవది బంధురం ............................ యార్తయై.

12. క్వణదణు ............................ కుట్టిమమ్మునన్.

IV. ఈ క్రింది పద్యములలో ఒకదానికి భావము వ్రాయునది : 1 × 4 = 4

13. అజినాషాఢ ధరుండు, ప్రౌఢతర భాషాతి ప్రగల్భుండు, నీ
రజ బంధు ప్రతిమాన తేజుడు, జటారాజచ్ఛటా తామ్ర మూ
ర్ధజు, డేకాకి, వటుండు, బ్రాహ్మణుడు విశ్రామార్థముం బోలెనా
త్రిజగన్మోహన మూర్తి సన్నిధికి నేతెంచెన్ వనాంతంబునన్.

14. 'స్వాగతమో స్వయంవర సమాగత రాజకుమారులార మీ
యాగ మనమ్ముచే హృదిప్రహర్ష పరిప్లుతమయ్యె ఈ ధను
ర్యాగమునందు శంకర శరాసన మెక్కిడునెవ్వడా మహా
భాగు వరించు నాయనుగు పట్టి సమస్త సభా ముఖమ్మునన్'.

V. ఈ క్రింది ప్రశ్నలో *రెండింటికి* సమాధానాలు వ్రాయునది : 2 × 4 = 8

15. కపట వటుడు పార్వతిని అడిగిన కుశల ప్రశ్నలేవి ?

16. భానుమతి కర్ణులు చదరంగం ఆడిన విధానాన్ని వివరించండి.

17. ఖడ్గ తిక్కనను తల్లి అవమానించిన విధం ఎలాంటిది ?

VI. ఈ క్రింది ప్రశ్నలలో *రెండింటికి* సమాధానములు వ్రాయునది : 2 × 4 = 8

18. పాంథుడు క్రూర జంతువును నమ్మి ప్రాణాలు పోగొట్టుకొన్న విధమేది ?

19. 'పునశ్చరణ' అంటే ఏమిటి ? దానివలన కలిగే ఫలితాలు ఏమిటి ?

20. 'ఎయిడ్స్' అదుపు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఎట్టిది ?

VII. ఈ క్రింది వానిలో *మూడింటికి* సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది : 3 × 3 = 9

21. ఒకండిది తీర్పగావలెన్.

22. బిచ్చము నెత్తుట లోటుగాదు సిగ్గుచేటు.

23. తెలుగు భాషవారి కృషికి ఎంతైనా రుణపడి వుంది.

24. ఈ వ్యాప్తిని అణచడం నిప్పును కొంగున దాచినట్లే.

25. రాజ్యము వీరభోజ్యమని కదా !

26. ఇది మా వంశమునకు మాయని మచ్చ.

VIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది : 1 × 9 = 9

27. నాగమ నాయకుని రాజ ధిక్కారం.

28. శ్రీకృష్ణదేవరాయల రాజనీతి.

29. చంద్రమౌళి పాండ్యుని పాత్ర చిత్రన.

IX. ఈ క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధి పేరు, సూత్రం వ్రాయునది : 3 × 2 = 6

30. ధరేశుడు

31. కులాంగన

32. వినోదనైకఫలము

33. అభ్యుదయము

34. మనోరథము

35. జగన్మోహిని

X. ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహవాక్యములు వ్రాసి, సమాసములను తెలుపుము : 4 × 1 = 4

36. విషాద రోషములు

37. ముల్లోకాలు

38. మంచిమాట

39. తురంగశ్రేణి

40. చంద్రవదన

41. యథాశక్తి

XI. ఈ క్రింది వానిని గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది : 4

42. ''రాచ వస్త్రాదులెందరో తేచినారు''

XII. ఈ క్రింది వానిలో అలంకారాన్ని వివరించుము : 4

43. అల్కమది నిల్పితి రక్కసతాల్మి జిచ్చొడి గట్టినయట్లు

XIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది : 1 × 9 = 9

44. జాతీయ సమైక్యత

45. విద్యార్థులు - సంఘ సేవ

46. కంప్యూటర్

XIV. 47. ఈ క్రిందివానిని సంక్షిప్తీకరించండి : 5

అభ్యుదయ కవితా యుగం నిజానికి భావ కవితా యుగం మీద. ప్రబంధ యుగం మీద ఒక పెద్ద తిరుగుబాటు. భావ కవులు చేయదలచుకొని కూడా అది చేయలేక పోయారు. వారు ఎన్నుకొన్న కావ్య వస్తువులు, రచనా రీతి, కవి సమయాలు మొదలగునవన్నీ ప్రబంధ యుగానికి చాల దగ్గర చుట్టాలే. అనుకున్నంత కొత్తగా ఏమీ లేకపోవటంచేత అభ్యుదయ వాదం విజృంభించింది. అభ్యుదయ వాదం విజృంభించటానికి ప్రథమ కారణం మార్క్సిస్టు దృక్పథం. రష్యాలో వచ్చిన విప్లవం ప్రపంచములో అన్ని దేశాల్లోని అన్ని వర్గాల ప్రజలనూ ఒక ఊపు ఊపిందంటే అతిశయోక్తి కాదు. అప్పటికి ఉన్న సాంఘిక వ్యవస్థలోని లోపాలతో విసుగెత్తి ఉన్న ప్రజలకు ఒక క్రొత్త సాంఘిక వ్యవస్థను ఆచరణలో చూపించింది. ఇదీ మన గమ్యం అని అందరిచేత అనిపించుకుంది. దీనివల్ల అసలు మార్క్సిస్టు దృక్పథానికే ప్రపంచంలో అంతకు ముందు లేని గౌరవ మర్యాదలు లభించాయి.

XV. 48. ఈ క్రింది విషయమును తెలుగునకు అనువదించునది : 6

The traditional system of education evolved at time when education confined to small number and other techniques of teaching were not available. Today thanks to remarkable developments in the field of communication technology. Teaching can be done even in the remote corners while maintaining high quality.

XVI. ఈ క్రింది వానిలో రెండు సామెతలను వివరించి వ్రాయునది : $2 \times 3 = 6$

49. అనువుగాని చోట అధికుల మనరాదు.
50. రాజుల సొమ్ము రాళ్లపాలు.
51. కలిమికి పొంగరాదు లేమికి క్రుంగరాదు.
52. కోటి విద్యలు కూటి కొరకే.

XVII. ఈ క్రింది వానిలో నాల్గింటికి వ్యతిరేక పదాలు వ్రాయునది : $4 \times 1 = 4$

53. కీర్తి
54. దుర్జనుడు
55. ధర్మం
56. కలిమి
57. ఆశ
58. న్యాయం